teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 266 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 31 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విద్యలో విప్లవాత్మక మార్పుల దిశగా ప్రణాళికలు

### ఏఐ ద్వారా పాఠశాల విద్యలో మార్పులకు యోచన

### డిజిటల్ మోడ్‌లోకి మార్చాలని ప్రభుత్వం కీలక నిర్ణయం




తెలంగాణ బ్యూరో, జనవరి 30 (తీన్మార్ న్యూస్): అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ప్రోత్సహిస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్ తాజాగా ఏఐ ద్వారా పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పుల దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పాఠశాల విద్యను డిజిటల్ మోడ్‌లోకి మార్చాలని ప్రభుత్వం

మిగతా 2 లో

## ఎయిడెడ్ విద్యాసంస్థల్లో దివ్యాంగులకు

# 5% రిజర్వేషన్లు

### విద్యార్థుల ప్రవేశాలకు 5 సం.ల మినహాయింపు

### ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




02

## తెలంగాణలో అమలులోకి


# ఎన్నికల కోడ్

## కొత్త స్కీంలకు "కోడ్" బ్రేక్

### ఇప్పటికే ప్రకటించిన స్కీంలు అమలు

ఫిబ్రవరి 3న విడుదలకానున్న ఎన్నికల నోటిఫికేషన్, 27న పోలింగ్

జిల్లాల్లో తగ్గనున్న మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు





తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. కాగా ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. సంబంధిత జిల్లాల్లో మోడల్ కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. తెలంగాణలో ఒక గ్రాడ్యుయేట్, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఫలితాలు వెల్లడికానుండగా, ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది.

02



## ఫిబ్రవరి 7న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

యోచనలో తెలంగాణ సర్కార్
కుల గణన నివేదికపై ఆమోదం
తెలుపనున్నట్లు సమాచారం

.. వివరాలు 2లో



## మద్యం ధరలు పెంపుకు ప్రభుత్వంపై కంపెనీల ఒత్తిడి


ధరల పెంపుపై తెలంగాణ సర్కార్ సందిగ్ధం

.. వివరాలు 2లో

## ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లకు కాలేజీకి

# వెళ్లాల్సిన పనిలేదు

### మొబైల్ కే రానున్న హాల్ టికెట్లు




తెలంగాణ బ్యూరో, జనవరి 30 (తీన్మార్ న్యూస్): ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభవార్త. ఇక హాల్ టికెట్ల కోసం కాలేజీకి వెళ్లాల్సిన అవసరం లేదు. విద్యార్థుల మొబైల్ కే హాల్ టికెట్లు రానున్నాయి. విద్యార్థులు ఇచ్చిన మొబైల్ ఫోన్ నంబర్లకు ఇంటర్ బోర్డు అధికారులు లింక్

మిగతా 2 లో

## ఉప్పెనలా పెరిగిపోతున్న ఆన్‌లైన్

# బెట్టింగ్ యాప్స్

### మోసపూరిత ఆకర్షనకు బలవుతున్న ప్రజలు

### టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

### ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్




హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఉప్పెనలా పెరిగిపోతున్నాయి. యూట్యూబ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్, ఇన్‌ఫ్లుఎన్సర్లు వీటిని తెగ ప్రమోట్ చేస్తూ, అమాయక ప్రజలను

మిగతా 2 లో



# పౌరుల హెల్త్ ప్రొఫైల్‌కు ప్రభుత్వం చర్యలు

### దోహదపడనున్న ఏఐ ఆధారిత మొబైల్ యాప్ వెబ్

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రతి పౌరుని 'హెల్త్ ప్రొఫైల్'ను రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందు కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత మొబైల్ యాప్ వెబ్ దోహదపడతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ

మిగతా 2 లో

# మావోయిస్టు నేతలకు

## పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ మహేష్ గౌడ్



### జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): మావోయిస్టు పార్టీ నేతలకు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సంచలన పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటోందని అన్నారు. నక్సలిజం ఇప్పుడు లా అండ్ ప్రాబ్లంగా మారిందని

మిగతా 2 లో

## వాహనదారులకు జీహెచ్ఎంసీ బిగ్ అలర్ట్


### జనవరి 30 నుండి సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆంక్షలు

### రెండు నెలల పాటు కొనసాగనున్న ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని వాహనదారులకు జీహెచ్ఎంసీ బిగ్ అలర్ట్ జారీ చేసింది. గచ్చిబౌలి జంక్షన్ లోని ఎస్ఆర్డిపి శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా 2025 జనవరి 30 నుండి చుట్టుపక్కల ప్రాంతాల్లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు

మిగతా 2 లో





## నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

న్యూ ఢిల్లీ, జనవరి 30 (తీన్మార్ న్యూస్): నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సెషన్ ప్రారంభమవుతుంది. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు కొద్దిసేపు

మిగతా 2 లో

## కుంభమేళాలో తొక్కిసలాటపై కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

### యూపీ ప్రభుత్వం మృతుల సంఖ్య స్పష్టతపై స్పందించిన కేఏ పాల్

### అబద్ధాలు చెబుతోందని ఆరోపనలు



తెలంగాణ బ్యూరో, జనవరి 30 (తీన్మార్ న్యూస్): మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో 300 మందికి పైగా భక్తులు చనిపోతే కేవలం 30 మందే

మిగతా 2 లో




## ఫిబ్రవరి 1న న్యూఢిల్లీలో ప్రారంభం కానున్న ప్రపంచ పుస్తక ప్రదర్శన

న్యూ ఢిల్లీ, జనవరి 30 (తీన్మార్ న్యూస్): న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్ 2025 ఫిబ్రవరి 1న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం, రిపబ్లిక్ ఆఫ్ ఇండియా యొక్క 75 సంవత్సరాల జ్ఞాపకార్థం వీది పీపుల్ ఆఫ్ ఇండియా

మిగతా 2 లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఇండియా... ఇప్పుడు సూపర్ పవర్

భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రరాజ్యాంగా ఎదుగుతోంది. దీంతో పాటే.. భారత రక్షణ సామర్థ్యాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. భారత్ అమ్ములపొదిలో కొత్త కొత్త ఆయుధాలు వచ్చి చేరుతున్నాయి. ముఖ్యంగా, ఆత్మనిర్భర్ భారత్ తన సొంత టెక్నాలజీతో ప్రపంచం ఉలిక్కిపడే ఆయుధాలను తయారు చేస్తోంది. ఇందులో భాగంగానే.. ఈ రిపబ్లిక్ డే పెరెడ్‌లో రెండు కీలక ఆయుధాలను దేశానికి పరిచయం చేయబోతున్నారు. శత్రు దేశాల వెన్నులో వణుకుపుట్టించే ఈ క్షిపణులు 75 ఏళ్ల గణతంత్ర దినోత్సవ వేడుకలో మరింత ప్రత్యేకంగా నిలిచాయిభారత్ అంటేనే ఇప్పుడు ప్రపంచమంతా అలెర్ట్ అవుతోంది. అంతర్జాతీయంగా భారతదేశ పరపతి అగ్రదేశాలకు దాదాపు సమానమయ్యింది. ముఖ్యంగా, రక్షణ రంగంలో భారత్ తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపిస్తోంది. "ఎప్పుడొచ్చామన్నది కాదు.. బుల్లెట్ దిగిందా.. లేదా" అనే లెవల్లో? ఒకప్పుడు, కాస్త వీక్‌గా ఉన్న భారత రక్షణ రంగం? ఇప్పుడు సగర్వంగా ఛాతి చూపి నిలుస్తోంది. జబ్బ చరిచి కమాన్ అనే స్థాయికి వెళ్లింది. బంగ్లాదేశ్ లాంటి తోక ఊపుళ్లకే కాదు.. ఆగర్భ శత్రువు పాకిస్తాన్‌తో పాటు.. చారిత్రక ఎనిమీ చైనాలకు కూడా చెమటలు పట్టించేంతగా భారత్ రక్షణ సామర్థ్యం పెరిగింది. ఇప్పుడు, అగ్ర రాజ్యాలను సైతం కించింతైనా కేర్ చేయని స్థాయిలో భారత్ త్రివిధ దళాలు బలం పుంజుకున్నాయి. ఒకప్పుడు, దిగుమతులపై ఆధారపడిన భారత్ రక్షణ రంగం.. 75 ఏళ్ల గణతంత్రం జరుపుకునే నాటికి ప్రపంచానికి సరికొత్త ఆయుధాలను పరిచయం చేస్తోంది. ఫ్రాన్స్ లాంటి అగ్రదేశాలు కూడా భారత్ ఆయుధాలపై ఆసక్తి చూపుతున్నాయి. దటీజ్ భారత్ అనే విధంగా భారతదేశం తన వెపనరీని అభివృద్ధి చేసుకుంది. అందులో, సరికొత్తగా రెండు కీలకమైన ఆయుధాలను ఈ రిపబ్లిక్ డేలో ప్రదర్శిస్తున్నారు. శత్రుదేశాల కుతంత్రాలను ధీటుగా ఎదుర్కోవాలంటే రక్షణ రంగంలో మెరుగైన ఆయుధ సంపత్తి అవసరం. అందుకే భారత్ కొన్నేళ్లుగా దీనిపై దృష్టి సారించింది. అనేక స్వదేశీ ఆయుధాలను సిద్ధం కూడా చేసింది. అందులో అత్యంత ముఖ్యమైంది పినాక. భారత భూభాగంపై కన్నేసిన చైనాకు షాకిచ్చే విధంగా భారత తన సొంత టెక్నలజీతో ఈ కొత్త వెపన్‌ను తయారుచేసింది. ఇటీవల కాలంలో అభివృద్ధి చేసిన ఈ పినాక ఎంకే-1ను భారత్ ఈ గణతంత్ర దినోత్సవంలో ప్రదర్శించనుంది. భారీ లక్ష్యాలను సైతం ఛేదించగల పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్, ప్రత్యర్థి తేరుకునేలోపే టార్గెట్‌ను బూడిదగా మార్చేస్తుంది. సాయుధ బలగాల కార్యచరణ సంసిద్ధతను మెరుగుపరచడంలో భాగంగా.. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో పినాక రెజిమెంట్‌లను మోహరిస్తున్నారు. పినాక మార్క్-1 కు 45 కి.మీ., మార్క్-2 కు 65 కి.మీ. పరిధి ఉంది. పినాక వ్యవస్థ 44 సెకండ్లలో 12 హై ఎక్స్‌ప్లోజివ్ రాకెట్లను పేల్చగలదు. ఈ వ్యవస్థ తేలిగ్గా రవాణా చెయ్యగలిగేలా, టాటా ట్రక్కుపై మోహరించి ఉంటుంది. ఇది మొదట కార్గిల్ యుద్ధంలో పాల్గొంది. పర్వతాలపై ఉన్న శత్రు దళాలను విజయవంతంగా నిర్వీర్యం చేసింది. తర్వాత, దీన్ని భారత సైన్యంలో పెద్ద సంఖ్యలో చేర్చుకున్నారు. 2014 నాటికి, ఏటా 5,000 పినాక రాకెట్లు ఉత్పత్తిలో ఉన్నాయి. ఎక్కువ పరిధి, అధిక కచ్చితత్వం కలిగిన మెరుగైన పినాక అభివృద్ధి దశలో ఉంది. ఈ పినాక వ్యవస్థ ధర రూ. 2.3 కోట్లు. పినాక ఒక సంపూర్ణ రాకెట్ వ్యవస్థ. ఒక్కో పినాక బ్యాటరీలో? ఒక్కో దానిలో 12 రాకెట్లు కలిగిన 6 లాంచరు వాహనాలు, 3 రాకెట్ సరఫరా వాహనాలు, ఫైర్ కంట్రోల్ కంప్యూటర్ ఉన్న 2 కమాండ్ పోస్ట్ వాహనాలు ఉంటాయి. ఇందులో ఒక డిజికోరా మెట్ రాడార్ వ్యవస్థ కూడా ఉంటుంది. 6 లాంచర్లు కలిగిన ఈ బ్యాటరీ.. 1000 మీ విస్తీర్ణంలోని ప్రాంతాన్ని నిర్వీర్యం చెయ్యగల సార్థ్యంతో పనిచేస్తుంది. ఇలాంటి, 72 రాకెట్లు కలిగిన బ్యాటరీని సైన్యం మోహరిస్తుంది. ఈ రాకెట్లన్నిటినీ 44 సెకండ్లలో పేల్చొచ్చు. ఇక, ప్రస్తుత ప్రపంచ ఉద్రిక్తతల మధ్య చాలా దేశాలు మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్ల పట్ల ఆసక్తిని కనబరుస్తున్న తరుణంలో.. పినాక రాకెట్‌ను ఆర్మేనియాకు కూడా సరఫరా చేయడం ప్రారంభించింది. అత్యంత శక్తివంతమైన ఈ స్వదేశీ పినాక రాకెట్‌పై ఇటీవల ఆగ్నేయాసియా, యూరప్‌లోని అనేక దేశాలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయి. అంతెందుకు, ప్రపంచంలోని అతి శక్తిమంతమైన దేశాల్లో ఒకటైన ఫ్రాన్స్? ఓ51 జలాంతర్గాములు, రాఫెల్ యుద్ధవిమానాలు, లుక్‌లెహ్ శతఘ్నుల వంటి అధునాతన ఆయుధ వ్యవస్థలు ఉన్నప్పటికీ? భారత్‌కు చెందిన పినాకను కావాలనుకుంటోంది. ఇందులో భాగంగా, గతేడాది నవంబర్ నుండి ఫ్రెంచ్ ఆర్మీ అధికారులు భారత్‌తో చర్చలు జరుపుతున్నారు. ఇక, మరో అత్యద్భుతమైన ఆయుధాన్ని కూడా ఈ రిపబ్లిక్ డేలో భారత్ ప్రదర్శిస్తోంది. మొట్టమొదటిసారిగా పరేడ్‌లో ప్రళయ్ మిస్సైల్ కన్పించనుంది. ఇది శత్రువులకు సవాలుగా మారే అత్యాధునిక ఆయుధం. డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఈ మిస్సైల్ భారత్ శక్తి సామర్థ్యాలకు ఓ మచ్చుతునక. సరిహద్దు రక్షణలో ప్రళయ్ మిస్సైల్ కీలకంగా మారుతుంది. చైనా, పాక్‌లకు చెక్ పెట్టాడానికి, ప్రత్యేకంగా ప్రళయ్‌ను ఎల్ఐసీ, ఎల్ఓసీ వెంట మోహరించేందుకు రూపకల్పన జరిగింది. శత్రువుల వ్యూహాల్ని ఇది ధ్వంసం చేయగలదు. ఇతర మిస్సైల్స్‌తో పోలిక ప్రళయ్ మిస్సైల్‌ను చైనాకు చెందిన డోంగ్ ఫెంగ్ 12, రష్యాకు చెందిన ఇస్కాండర్ మిస్సైల్‌కు సమానమని తెలుస్తోంది. ఈ మిస్సైల్ యుద్ధ మైదానంలో శత్రువులకు దీటైన సమాధానం చెబుతుంది. ప్రళయ్ మిస్సైల్ సాంకేతిక ప్రత్యేకతలు ఈ మిస్సైల్ 350 కిలో మీటర్ల నుండి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదు. అలాగే, 500 నుండి 1000 కిలోల వరకూ పేలోడ్ తీసుకెళ్లగలదు. లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ-ఆఖీఆూ అభివృద్ధి చేసిన ఈ వార్ వెపన్.. భూ ఉపరితలం నుండి ఉపరితలం నుండి ప్రయోగించ గలిగిన స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణి. అత్యంత కచ్చితత్వంతో ఛేజ్ చేయగలిగిన ఈ మిస్సైల్‌ను మొబైల్ లాంచర్లతో ప్రయోగించొచ్చు. వీటిని క్వాసీ బాలిస్టిక్ మిస్సైల్స్‌గా పిలుస్తారు. ఇవి బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైల్స్ రెండింటి లాగా పనిచేస్తాయి. భారత రక్షణ రంగ వ్యూహంలో భాగంగా దేశ ఉత్తర సరిహద్దులను బలోపేతం చేయడానికి ప్రళయ్ క్షిపణి సేవలను వినియోగిస్తున్నారు.

# వేసవిలో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించాలి

### జిల్లా విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జ్.నరేష్



మహబూబాబాద్ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): విద్యుత్ వినియోగ దారులకు తెలియ జేయునది ఏమనగా, రానున్న వేసవిలో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించాలని జిల్లా విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ సర్కిల్ ఆఫీస్ జ్.నరేష్ ఆధ్వర్యంలో, జిల్లా విదుత్ నోడల్ ఆఫీసర్ డ్.శ్రీధర్, సెక్షన్ ఇంజనీర్స్ సబ్ డివిజన్ / డివిషనల్ ఇంజనీర్స్ తో భేటీ నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా అంతరాయాలు లేకుండా రానున్నలోడ్ కు గుర్తించి మీదుగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు నియంత్రికలు ట్రాన్స్ఫార్మర్స్, ప్రత్నామ్నాయ నియంత్రికలు ఏర్పాటు చేయాలనీ సూచించారు. -ఓవర్లోడ్ ట్రాన్స్ఫర్మెర్స్ మొత్తం 349.గుర్తించడం జరిగింది. మున్సిపల్ టౌన్స్ వారీగా అర్బన్ ఏరియాలో మహబూబాబాద్ టౌన్-30 డోర్నకల్ టౌన్-22 తోఱుర్-14 మరిపెడ-17 మండల్ వారీగా కేసముద్రం-13, గూడూరు-25 ,ఏనుగుర్తి-14, కొత్తగూడ -18 ,కురవి-39, సెరోలే-22 -27 , బయ్యారం కొత్తపేట-30 పెద్దవంగరా-21, చిన్నగూడూర్-18, దంతలపల్లి-21, నెల్లికుదురు-31, నర్సింహులపేట-22, ఇంకా రురల్ సెక్షన్స్ లలో 55 గుర్తించటమైనది. ఓవర్లోడ్ ట్రాన్స్ఫార్మర్స్ లో, 93 ట్రాన్స్ఫార్మర్స్ ఫీల్డ్ లో ఛార్జ్ చేయటం జరిగింది. మిగిలిన ట్రాన్స్ఫార్మర్స్ కి సమ్మర్ ఆక్షన్ ప్లాన్ ప్రోగ్రాం లో భాగంగా, ఫిబ్రవరి, మార్చ్ నెలల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించటం జరిగింది. ఓవర్లోడ్ ఫీడెర్స్ గుండ్రాతిమడుగు గుర్తించి, లోడ్ బిఫ్ర్యాట్ చేతం కొరకు ఎస్టిమేట్ ఐంది టెండర్ ప్రాసెస్ లో ఉంది. 11 కెవి ఫీడెర్స్ అల్లిగూడెం, వేమునూర్ లోడ్స్ బిఫ్రేకేషన్ పనులు జరుగుచున్నవి. సుబ్స్టేషన్స్ లో ఓవర్లోడ్ గుర్తించి అదనంగా పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయటానికి తగిన ఎస్టిమేట్ చర్యలు తీసుకోనున్నారు. అయ్యగారిపల్లి 8 ఎంవీఏ, ఎల్లంపేట సుబ్స్టేషన్ జంగిలిగొండ, గుండ్రాతిమడుగు, తోడేళ్ళగిడెం సుబ్స్టేషన్స్ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ పెట్టనున్నారని విద్యుత్ అధికారులు తెలియజేశారు. ఇట్టి మీటింగ్ లో, డెటెక్నికల్ , పెద్దిరాజం, విజయ్, మహబూబాబాద్, మధుసూదన్, రాజ్యాలక్ష్మి, అసిస్టెంట్ డివిషనల్ ఇంజనీర్ కమర్షియల్, ప్రశాంత్ ఏడిఈ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



ములుగు, జనవరి 30 (తీన్మార్ న్యూస్)::ములుగు జిల్లా నమస్తే తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ బోయినపల్లి శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ములుగు జిల్లా నమస్తే తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ బోయినపల్లి శ్రీధర్ తల్లి నిన్న చనిపోవడం జరిగింది. ఆ విషయాన్ని తెలుసుకొని నిన్న అందుబాటులో లేనందున ఈరోజు వారిని కలిసి ఫార్మర్షించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, గండ్రకోట సుధీర్, గడ్డమీద భాస్కర్, కవ్వంపల్లి బాబు, గజ్జి నగేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపై కళా జాతా ప్రదర్శన





మహబూబాబాద్ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలంలోని బయ్యారం, గంధం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉప్పలపాడు, ఎస్ పి తండా, సింగారం గ్రామాలలో జిల్లా డిపిఆర్ఓ ఆద్వర్యం లోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు రవీందర్ గౌడ్, కొమిరె వెంకన్నల ద్వారా కళాజాతా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ కార్యక్రమాలైనా పరిసరాల పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులు మలేరియా డెంగ్యూ, చికెన్ గునియా ఫైలేరియా, హెచ్ఐవి ఎయిడ్స్, భ్రుణ హత్యలు, సాధారణ ప్రసవాలు గురించి పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఎస్‌పి తండా, సింగారం గ్రామాలలో జరిగిన కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా వుందని, వైద్య పరికరాలను మంచి అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, సమాజములోని ప్రతి పౌరుడు బాధ్యత వహిస్తూ కాలువలలో, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం వేయకుండా గ్రామపంచాయతీ వారి కుండీలలో మాత్రమే వేసి వారి గ్రామాలను పరిశుభ్రముగా వుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో గంధంపల్లి వైద్యాధికారి ఉస్మాన్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు పురుషోత్తం, స్థానిక ఎం ఎల్ హెచ్ పి, పవన్, అశోక్, సూపర్వైజర్ కృష్ణ చైతన్య, అన్నామేరి, స్టానిక గ్రామ కార్యదర్శి రాంబాబు, ఆరోగ్య కార్యకర్త సుధారాణి, కవిత, సుజాత, ఆశా కార్యకర్తలు, కళాజాత బృందం, కొమిరె వెంకన్న, రవీందర్ గౌడ్ సత్యనారాయణ, నరేష్ యుగంధర్, రాజ్యలక్ష్మి, కీర్తి, రోజా రాణి, ప్రజలు పాల్గొన్నారు.

# మస్జిద్ పూనర్ నిర్మాణ పనిని పరిశీలించిన అదనపు కలెక్టర్




వరంగల్ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశముల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ (గాంట్ ఇన్ ఎయిడ్ పథకము (కింద వర్ధన్నపేటలో గల మస్జిద్ పూనర్ నిర్మాణము చేయబడిన పనిని సంధ్యా రాణి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పరిశీలించడము జరిగినది. స్థానిక మస్జిద్ కమిటీ సభ్యులకు పలు సూచనలు జరీ చేసినారు. ఇట్టి కార్యక్రమములో టి. రమేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, వర్ధన్నపేట్ మునిసిపాలిటి ఇంజినీరింగ్ సిబ్బంది,స్థానిక మాజిద్ కమిటీ సభ్యులు హాజరైనారు.

# కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ కార్యక్రమం





ములుగు జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు "స్పర్శ్ లెప్రసీ అవగాహన ఉద్యమ కార్యక్రమంను" ములుగు జిల్లా ప్రధాన ఆస్పత్రి వద్ద జెండా ఊపి కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి , కుష్టు రహిత ములుగుగా మార్చాలని తెలిపారు. మహాత్మా గాంధీ కుష్టు వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గుర్తుగా ,ఈరోజు మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30న" కుష్టు వ్యాధి నివారణ దినంగా" పాటిస్తున్నామని చెప్పారు. గ్రామ సభలో గ్రామ పెద్దలు యువకులు సోదరీ సోదరీమణులు మరియు పిల్లలతో, కుష్టు వ్యాధి రహిత సమాజ ఏర్పాటుకు ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. కుష్టి వ్యాధి వంశపార్యం పరంగా వచ్చే వ్యాధి కాదని గత జన్మలో చేసిన పాపం వల్ల వ్యాధి సోగదని తెలుపుతూ కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రే అనే క్రిమి వల్ల వస్తుందని ఇది దీర్ఘకాలికమైన వ్యాధనీ, దీనిని మల్టీ డ్రగ్ తెరపి ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని తెలిపారు. జిల్లా లెప్రొసీ నియంత్రణాధికారి డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా ప్రణాళికలను తయారు చేసుకొని, ప్రణాళిక యుతంగా గ్రామ సభలను నిర్వహించి, లెప్రసీ పట్ల ఆరోగ్య సిబ్బంది అవగాహనను పెంపొందించాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు 30వతేదీ జనవరి నుండి 13 ఫిబ్రవరి వరకు ఇంటింటి సందర్శన భావించి అనుమానితులున్న స్పర్శ లేని మచ్చలున్న వ్యక్తులను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు పంపించి, వ్యాధి గ్రస్తులను గుర్తించి, వారికీ మందులు పంపణీ చేసి, చికిత్స అందించాలనీ డాక్టర్. చంద్రకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో. సంపత్, డి.పి. ఏమో. ఓ సాంబయ్య, సంజీవరావు, పర్యవేక్షకులు దేవేందర్, నిర్మలా మేరీ, దెవమ్మ, కమల పుష్పకుమారీ, మేరీ, రాయిని గూడెం ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు వెంకటాపురం సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



### 420 మోసాలపై గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేత

సంగెం, జనవరి 30 (తీన్మార్ న్యూస్): మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు ఈ అసమర్థ ప్రభుత్వం కళ్ళు తెరిపించి ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించి ఈ చేతకాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించి ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాపాడాలని మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేసారు.

# హరీష్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చౌడారం గ్రామస్తులు

### - హరీష్ రావు లేకుంటే సిద్దిపేట అభివృద్ధి అయ్యేది కాదు



చిన్నకోడూరు, జనవరి 30 (తీన్మార్ న్యూస్): చిన్నకోడూరు నుండి చూడడం వరకు మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు రెన్యూవల్ కోసం కోటి 50 ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన మాజీ మంత్రి శాసనసభ్యులు హరీష్ రావుకి చోడవరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ సీఎం కేసీఆర్ హరీష్ రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన మండల పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మతో కలిసి మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా సిద్దిపేట ప్రాంతాన్ని దాదాపుగా అన్ని రోడ్లను కూడా బీటీ రోడ్లుగా మార్చి ఎప్పటికప్పుడు రోడ్ల పర్యవేక్షణలో గుంతలు పడితే రెన్యువల్ కోసం ప్రభుత్వ ద్వారా నిధులు సేకరించి రోడ్లను రెన్యూవల్ చేస్తూ ప్రజల శ్రేయస్సును కోరుతున్న హరీష్ రావు మా ప్రాంతానికి ఒక వరమని దేవుడిచ్చిన గిఫ్ట్ అని వారు అన్నారు సిద్దిపేట ప్రాంతానికి హరీష్ రావు లేకుంటే సిద్దిపేట అభివృద్ధి జరిగేది కాదని అదృష్టం కొద్దీ యువ నాయకుడిగా సిద్దిపేటకు అరంగేట్రం చేసిన హరీష్ రావు ప్రజల శ్రేయ తన శ్రేయస్సుగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అటు అభివృద్ధితోపాటుగా ఇటు ప్రజా ఆరోగ్యాలను కాపాడడానికి తన వంతు కృషి చేస్తున్నాడని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో రాధాకృష్ణశర్మ కాముని శ్రీనివాస్ ములకల కనకరాజు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మేడికాయల వెంకటేశం ఏమి రెడ్డి భూమిరెడ్డి మాజీ సర్పంచులు బాలయ్య కనకయ్య ఇట్టబోయిన శ్రీనివాస్ కొండం రవీందర్ రెడ్డి గుండెల్లి వేణు తదితరులు ఉన్నారు

# గురుకులాల్లో ప్రవేశం కొరకు

### చివరి గడువు ఫిబ్రవరి 01

జనగామ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాల్లో చేరే విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు 2025, ఫిబ్రవరి 1వ తేదీ చివరి గడువు గా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. 2025, ఫిబ్రవరి 23వ తేదీన కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 నిర్వహిస్తున్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గురుకులాలలో చేరెందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుతో పాటు కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఒక ఫోటోతో దరఖాస్తుతో జతపరచాలన్నారు. జనరల్ గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశాలకు ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో ఆరు నుండి తొమ్మిదవ తరగతిలో ఖాళీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తును https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలన్నారు.

# మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బీఆర్ఎస్

- హామీలు నెరవేర్చకపోవడన్ని నిరసిస్తూ విగ్రహానికి వినతి
- ప్రజాపాలన చేతకాకపోతే తత్తబుట్ట సర్దుకో రేవంతాలు
- రాధాకృష్ణ శర్మ రాష్ట్ర బీఆర్ఎస్ కార్యదర్శి



చిన్నకోడూర్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలనపై అనుభవం లేని రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చి 4..20 యేశాలతో పోరంబోకు మాటలతో రాష్ట్రాన్ని అధోగతి పాల్ చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గురువారంనాడు చిన్నకోడూరు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ మండల పార్టీ అధ్యక్షులు కాబుని శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదని రేవంత్ రెడ్డితో పాటుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధినికల్పించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన పిదప కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరసిస్తూ వినతి పత్రం అందజేసి ప్రభుత్వంపై నిరసన తెలిపారు. అనుభవం లేని మాటలతో అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరుగ్యారంటీలు 420 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ఉచిత బస్సు తప్ప నేటికీ చేసింది ఏమీ లేదని కళ్యాణ లక్ష్మి తులం బంగారం లేదని ఆసరా పింఛన్లు నేటికీ పెంచలేదని నిరుద్యోగులకు మృతి ఏమాయని గృహలక్ష్మి ఎటుబాయేనని ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్క హామీని నెరవేర్చని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ హరీష్ రావుల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు దాటిన ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని ఇంత దౌర్భాగ్యమైన ప్రభుత్వాన్ని ఎన్నుకొని ప్రజలు తప్పు చేశామని భావిస్తున్నారని రాబోయే రోజులలో రేవంత్ రెడ్డి మెడలు వంచైనా హామీలు నెరవేర్చే విధంగా రేవంత్ పై పోరాటం చేస్తామని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కొండం రవీందర్ రెడ్డి మేడికాయల వెంకటేశం పానుగంటి రమేష్ ఇట్టబోయిన శ్రీనివాస్ గుండెల్లి వేణు మాజీ సర్పంచ్ ఎల్లం బంక పోచయ్య పంపొరి కనకయ్య కొలను రఘు వర్మ మన్నె ఆనంద్ గొల్లపల్లి రాజా శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి.





## మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ జనవరి 30 తీన్మార్ న్యూస్:-

పదవ తరగ తిలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. గురువారం మక్తల్ నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2D,3D యానిమేషన్ తో క్యూఆర్ కోడ్ కలిగిన స్టడీ మెటీ రియల్ ను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి ఈ మెటీరియల్ వినియోగించుకొని ఆత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ముందుండి విద్యార్థులను గైడ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నియోజ కవర్గంలోని అన్ని పాఠశాలల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయు లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాఠశా లలో మౌలిక వసతులు కల్పనకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత కార్మిక విభాగ అధ్యక్షులు కేశం నాగరాజుగౌడ్ ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూరు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీను మాజీ మండల అధ్యక్షులు రహమతుల యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్ ఎంఈఓ భాస్కర్ సింగ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సంస్కార వికాస శిక్షణ, పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావణ్య




హనుమకొండ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): పాఠశాల విద్యార్థులకు కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుసంధానం పెరిగి కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావణ్య అన్నారు. సంస్కార వికాస శిక్షణ, పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ సందర్భంగా గురువారం ఓరుగల్లు గ్రామర్ ప్లాటినం కౌన్సిల్ విద్యారణ్యపురి వారిచే ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు, సృజనాత్మక విద్యను అభ్యసించడం ద్వారా సృజనాత్మక శక్తి పెంపొందించడం జరుగుతుందని అన్నారు. కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్య సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వయోవృద్ధుల సంరక్షణ విద్యార్థులను, సన్మార్గంలో ప్రేరేపించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తద్వారా వారికి మానసిక ఉల్లాసంతో పాటు దేహదారఢ్యం పెంపొందుతుందని అన్నారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం ద్వారా కుటుంబ వ్యవస్థ వల్ల ప్రయోజనాలు తెలియజేయడం, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకొని వారికి అర్థమయ్యే రీతిలో తెలియచేయడం జరుగుతుందని పిల్లలు ఆ నెలలో చేసిన మంచి పనులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఎంత్కెనా అవసరమని అన్నారు. విద్యార్థుల మనోభావాలను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గత సంవత్సరం ఎస్ ఎస్ సి విద్యార్థులు మంచి మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతో పాటు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి అభీష్టం మేరకు ఆయా రంగాల్లో శిక్షణ పొంది ఉండాలని ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్ బుక్స్ జిల్లా కలెక్టర్ అందజేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనంను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా వెల్ఫేర్ అధికారి జయంతి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, ఎస్జీవో రామదాస్, కే. దామోదర్, యుగంధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు



వరంగల్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో గురువారం చేరారు. వారికి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్ సమక్షంలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా బీజేపీ నుంచి పత్రి సుభాష్, రాపర్తి శ్రీనివాస్, కోరుట్ల శ్రీనివాస్, పస్త కుమార్, తోట శ్రీధర్, రమేష్, రంజిత్, వీరన్న బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లావుల కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కేతిరి రాజశేఖర్, పత్రి రాజశేఖర్, పస్తం యాదగిరి, జోరిక రమేష్, నేరెళ్ల రాజు, వీర భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనవరి 30 (తీన్మార్ న్యూస్): కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. గురువారం, జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కోసం జాతిపిత మహాత్మాగాంధీ ముందుండి ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అంటరానితనం ఎక్కువగా ఉండేదని, ఈ వ్యాధి పట్ల వివక్ష చూపించేవారని, 1986 నుంచి కుష్టు నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వ పరంగా ఆరోగ్య శాఖ ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధికి బహుళ ఔషధ చికిత్స ఉందని, ఈ వ్యాధి ఉన్న రోగులను ముందుగానే గుర్తించి, 6-12 నెలల పాటు చికిత్స అందిస్తారని, చర్మంపై స్పర్శ, నొప్పి, దురదలేని మచ్చలు, చెవులపై, వీపుపై నొప్పిలేని బుడుపుల లక్షణాల వల్ల ఈ వ్యాధిని గుర్తించవచ్చన్నారు. ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని, దీని నివారణపై మరింతగా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అంతకుముందు కుష్టు వ్యాధి నిర్మూలన, నివారణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అదే పాఠశాలలోని విద్యార్థులకు అందించే భోజన్ వసతులను తనిఖీ చేసి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో వంట చేసే విధానాన్ని పరిశీలించి, ఈ రోజు మెనూలో ఏం ఉంది?ఏం వంట చేశారు. మెనూలో గుడ్లు ఏరోజు పెడుతున్నారు?మధ్యాహ్న భోజనం ఎన్ని గంటలకు వడ్డిస్తారు? వంటి తదితర వివరాలపై ఆరా తీశారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వంటలను నాణ్యతతో శుచిరుచికరంగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, భాస్కర్, వైద్యులు స్వర్ణ కుమారి, శ్యామ్ కుమార్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మామూనూర్లో కృషి విజ్ఞాన కేంద్ర కిసాన్ మేళ






వరంగల్ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో గురువారం కృషి విజ్ఞాన కేంద్ర మామూనూర్లో కిసాన్ మేళ నిర్వహించడమైనది. ఈ కిసాన్ మేళలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అధిక సాంద్రత ప్రత్తి సాగు యజన్యంలో మెలకువలు అనే చిరుపుస్తకంను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతు మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన పద్ధతులతో వ్యవసాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ప్రయోజనకరమైన అన్ని రకాల వ్యవసాయాన్ని రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ఉపయోగించు కోవాలి అని సూచించారు. మునగ పంటను పండించినట్లయితే అట్టి ఆకులను చాలా విలువలతో కూడుకున్న పోషకాలు ఉన్నాయని వాడిని ప్రతి ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు ఆహారంగా ఇచ్చినట్లయితే వాళ్లకి ఆరోగ్యంగా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులు ఐదురెకరాలు ఉన్నట్లయితే దాంట్లో ఫిష్ పాయింట్ పెట్టుకోవడం రాజకీయం కల్పిస్తుందని ఇట్టి విషయాన్ని రైతులకు తెలియజేయవలసిందిగా ఫిషరీస్ అధికారికి సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ సమీకృత వ్యసాయం చేపట్టాలి మరియు వ్యవసాయంలో యాంత్రీకరణ ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చు తగించవచ్చు అని తెలిపారు. డాక్టార్ రాజన్న మాట్లాడుతూ కృషివిజ్ఞాన కేంద్రం అందించిన సేవలు మరియు అధిక సాంద్రత ప్రతి సాగు 303 ఎకరాలలో 149 మంది రైతులతో ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. డాక్టర్ కిషన్ కుమార్ గారు మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పత్తి పద్ధతిని పాటించి అధిక దిగుబడులు సాధించాలని గులాబీ రంగు పురుగును తట్టుకోవాలని దీని వలన కూలీల ఖర్చు తగ్గుతుందని రైతులకు సూచించారు. ఇతర ముఖ్య అతిథులు కూడా అధిక పత్తి సాగు విధానంపై ప్రసంగించారు. తర్వాత వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డా. వీరన్న గారు అదిక సాంద్రత పద్ధతి పైన రైతుల సందేహాలు నివృత్తి చేసారు. ఈ కార్యక్రమానికి పీవీ నరసింహారావు పశువైద్య యూనివర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్,వరంగల్ జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ , జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంగీత లక్ష్మి, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ జ్యోతి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ శశాంక్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష, సాయి చంద్ మరియు సుశ్రుత్ సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలల ప్రిన్సిపల్ లు మరియు మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మనలోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్ - ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీకానుండగా ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారని, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13వ తేదీ వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి మూడవ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్, పబ్లిక్ పార్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టికర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపివేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలన్నారు.

# ఘనంగా మహాత్మ గాంధీజీ వర్ధంతి

దేవరకద్ర ప్రతినిధి,జనవరి30(తీన్మార్ న్యూస్)



వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి, అహింసతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని చెప్పిన మహానుబావుడు గాంధీజి అన్ని కొనియాడారు. గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని,స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ జీ పాత్ర మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా నిర్వహించాలి

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికపై సమీక్షా సమావేశం**
**- జిల్లాలో 2679 మంది ఉపాధ్యాయ ఓటర్లు**
**- జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**
**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




సూర్యాపేట, జనవరి 30 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి వరంగల్ -ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పై అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెబెక్స్ ద్వారా ఆర్డీఓ,తహసీల్దార్, ఎంపిడిఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ని జనవరి 29 నాడు విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 3 నాడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10 నామినేషన్లు వేయుటకు చివరి రోజు,ఫిబ్రవరి 11 నాడు నామినేషన్లు స్క్రూటిని, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి రోజు అని ఫిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3 నాడు ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 2679 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో మండలానికి ఒక్కటి చొప్పున 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ పి డి వివి అప్పారావు, డి పి ఓ నారాయణ రెడ్డి, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, ఎలక్షన్ డిటి వేణు,ఆర్డీఓ లు, తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై నారాయణ పాఠశాలలో అవగాహన కార్యక్రమం





**- విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ నరేష్**

మిర్యాలగూడ, జనవరి 30 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్ మిర్యాలగూడ డివిజనల్ ఇంచార్జి ఎస్ ఐ నరేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం మిర్యాలగూడ లోని నారాయణ పాఠశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాల పైన, మహిళలు మరియు పిల్లల భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నల్గొండ జిల్లా ఎస్పీ చరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన, వాళ్లతో ఫోటోలు దిగి మోసం చేసిన, ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించి ఇబ్బందులకు గురి చేస్తే షీ టీం బృందం చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థినుల భద్రత రక్షణ,100 డయల్, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అవగాహనా కల్పించారు. విద్యార్థులు ఫేక్ యాప్స్, మెసేజ్ లపై అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా సైబర్ మోసాలకు గురవుతే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోహిత, ఏవో సైదిరెడ్డి, ఏఎస్ఐ ప్రభాకర్,ఏడి వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్స్ అనూష, శ్వేత, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో మెరుగైన వైద్య సేవలకు కృషి చేస్తాం

**- సమస్యలను పరిష్కరిస్తా**
**- వన దేవతలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాలలో గల ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను కలెక్టర్ దర్శించుకున్నారు. అమ్మవార్ల పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించడానికి సాధ్యపడదని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సమస్యను పరిష్కరించడానికి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఈ నెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వివరించారు. గ్రామాలలోని సమస్యలను ప్రజలు సమిష్టిగా పెట్టించుకుని ఆయా సమస్యల పరిష్కారం కోసం కలసికట్టుగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందిస్తున్న దానిపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కొండపర్తి సందర్శన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చూపించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేకు రైతులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ, సంగెం మండలం చింతలపల్లి మండలాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్లు వెంకటస్వామి, రాజ్కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం



హనుమకొండ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కల్పించబడిన 2016 చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం కృషి చేయడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల శాఖ, వైద్య ఆరోగ్య, విద్యా, రెవెన్యూ శాఖల అధికారులతో దివ్యాంగుల హక్కుల పరిక్షణకు చేపట్టిన చర్యలపై అజెండా వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పూర్తి చేయడం జరుగుతుందని, వికలాంగుల సంఘం కోరిన విషయాలను పై అధికారుల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు జీవో 31 ప్రకారం ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు, 60 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు ఎన్నికవీధుల నుండి మినహాయింపుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖలో ఉపాధ్యాయ బదిలీలలో నిబంధనల మేరకు సదరన్ సర్టిఫికెట్ల ఆధారంగా ప్రాధాన్యత కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్ రాథోడ్, డి డబ్ల్యు ఓ జయంతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య తదితరులు పాల్గొన్నారు

# నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు**
**- అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్**





ఆత్మకూర్ జనవరి 30 తీన్మార్ న్యూస్:-

నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ అన్నారు. వనపర్తి జిల్లా అమరచింత మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో అమరచింత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని కావున గ్రామంలోని పలు కాలనీలలో కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, కాలనీలలో ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాలనీలలో ఉన్న సిసి కెమెరాలు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల జిల్లా కమాండ్ కంట్రోల్ నుండి మరి హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడు తాయన్నారు. గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు తో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేం దుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- విద్యార్థినిలకు నాణ్యమైన వైద్యం అందించాలి**
**- గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారి**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



సూర్యాపేట, జనవరి 30 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరి నగర్ గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం విద్యార్థినీలు అస్వస్థతకు గురికాగా అట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా, విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించిన గిరిజన బాలికల వసతి గృహ వార్డెన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాల వద్ద బుధవారం పాఠశాల వద్ద విరామ సమయంలో కొందరు విద్యార్థినిలు సమోసాలు కొనుగోలు చేసి తిని అస్వసతకు గురయ్యారు. కాగా వార్డెన్ విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లి సరైన వైద్య సేవలు అందించక పోవడంతో విద్యార్థులు అస్వసతకు గురయ్యారు.విద్యార్థినిలకు సరైన వైద్యం అందకపోవడంతో వారి ఆరోగ్యం క్షీణించిందని దీనికి అంతటికి నిర్లక్ష్యం వహించి, బాధ్యురాలైన వసతి గృహ వార్డెన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆర్టీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి



హైదరాబాద్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని వనస్థలిపురం లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్. చంటి ముదిరాజ్ మాట్లాడుతూ జాతిపితగా మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. దేశాభివృద్ధిలో మహాత్మా గాంధీ సూచనలను అనుసరిస్తూ యువత అడుగులు వేయాలని అన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అన్నివేళలా ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటుందని డాక్టర్.చంటి ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తులమహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయ హుండీల లెక్కింపు

**- రూ. 6,80,922 గా వచ్చినట్లు పేర్కొన్న ఆలయ అర్చకులు**



వెంకటాపూర్, జనవరి 30 (తీన్మార్ న్యూస్): గురువారం ములుగు జిల్లా పాలంపేటలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప) దేవస్థానం యొక్క హుండీలను గురువారం ఉ 11-00 గంటలకు సదరు దేవస్థానం మంటపము నందు పరిశీలకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పర్యవేక్షణలో హుండీలను విప్పి లెక్కించగా నోట్ల ద్వారా 6,41,935 రూ లు, నాణేముల ద్వారా 38,987 రూ లు మొత్తం 6,80,922 రూపాయలు వచ్చినట్లు పేర్కొన్న ఆలయ అర్చకులు. ఈ యొక్క హుండీ లెక్కింపులో పరిశీలకులు నందనం కవిత, కార్యనిర్వాహణాధికారి భిల్లా శ్రీనివాస్ మండలరెవిన్యూ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది అర్చకులు సిబ్బంది పురా వస్తు శాఖ సిబ్బంది మరియు టూరిజం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత



























జనగామ జిల్లా, జనవరి 30 (తీన్మార్ న్యూస్): గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాల అమలుకు ఎంతగానో కృషి చేసిన జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభలను విజయవంతం చేసిన మండల ప్రత్యేక అధికారులకు, వారి బృందాలకు, రెవెన్యూ విభాగం, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, డిప్యూటీ తహసీల్దార్లు, విద్యుత్, వైద్యారోగ్య, విద్య, ఎక్సైజ్, ఇలా వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులందరికీ ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకుముందు టీఎన్జీవోస్, పశు సంవర్ధక ఫోరం, వ్యవసాయ శాఖ వారి దైనందినలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, ఇతర వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








# ప్రిన్సిపాల్, క్లర్క్ వేధిస్తున్నారు

**- రహస్యంగా నా వీడియోలు తీశారు**

**- బేగంపేట్ మహర్షి కాలేజీలో అధ్యాపకురాలి ఆందోళన**



బేగంపేట: తనను రహస్యంగా వీడియోలు తీసి మహర్షి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, క్లర్క్ వేధిస్తున్నారని అదే కళాశాలకు చెందిన ఓ అధ్యాపకురాలు సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు బేగంపేట లోని మహర్షి కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. ఆమెకు మద్దతుగా విద్యార్థులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు కూడా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ.. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రజినీ, క్లర్క్ స్వామి తనను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25న వారు తన వీడియోలు రహస్యంగా తీశారని ఆరోపించారు. ఇదే విషయమై 27న బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తన పట్ల కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై ఆవేదన చెందారు. తనకు న్యాయం చేయాలని, తన పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య అక్కడకు చేరుకుని ఇరువర్గాల వాదన విన్నారు. ఇరువర్గాల వారి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పూర్తి విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. అలాగే, ఈ విషయం కోర్టు పరిధిలో ఉందని ఎక్కువగా మాట్లాడలేమని చెప్పారు. కాలేజీలో ప్రిన్సిపాల్ పోస్ట్ కోసం ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు వివాదానికి కారణమైనట్టు పోలీసులు భావిస్తున్నట్టు తెలిసింది.

# భూభారతి చట్టం రైతులకు వరం



పాలకుర్తి: ధరణి చట్టంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాంగానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వరం లాంటిదని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ సమితి చైర్మెన్ కోదండరెడ్డి అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో 'భూభారతి చట్టం'పై రైతులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో కోదండరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతోంన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం.. భూమిపై పూర్తి హక్కును కలిగి ఉండే విధంగా 2025 ఆర్ఓఆర్ భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన చివరి ఎకరా వరకు రైతుభరోసా అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. 2025 ఆర్ఓఆర్ భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు.

# ఆలయ పునర్నిర్మాణానికి 50వేల రూపాయల విరాళం

**పిన్నంచర్ల బిజెపి శాఖ ఆధ్వర్యంలో**



ఆత్మకూరు జనవరి 30 తీన్మార్ న్యూస్:-
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ పుణ్య నిర్మాణం కోసం పిన్నంచెర్ల గ్రామ బిజెపి శాఖ ఆధ్వర్యంలో 50 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ చంద్రశేఖర్ రెడ్డి కి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని సందర్భంగా వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు నీలారెడ్డి నాయకులు శివశంకర్ కురువ చిన్న నరసింహ అశోక్ నంద మహేందర్ రెడ్డి అశోక్ కుమార్ హరీష్ యాదవ్ రమేష్ రెడ్డి మహేందర్ రాజు గ్రామ పెద్దలు మల్లేష్ రావు బొంబాయి రాజు కుమ్మరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**- ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ**

ఆత్మకూరు జనవరి 30 తీన్మార్ న్యూస్:-
మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం రోజు వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు మండల బి ఆర్ ఎస్ పార్టీ మరియు చిట్టెం యువసేన ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో కేక్ కటింగ్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు




సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం రవి కుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ఎం.వి.రామన్ స్కూల్ అధినేత మొగిలి శ్రీధర్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరేశలింగం మండ్ల రామకృష్ణ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలి ఎన్నికలకు గులాబీ దూరం

అదిలాబాద్: తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు మార్చిలో జరిగే అవకాశం ఉంది. బీజేపీ ఇప్పటికే అభ్యర్థుల్ని ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థుల కసరత్తు చేస్తోంది. అయితే భారత రాష్ట్ర సమితిలో మాత్రం సందడి కనిపించడం లేదు. మూడు స్థానాల్లో ఒకటి ఉత్తర తెలంగాణలోని కీలక జిల్లాలు కలిపి ఉండే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం. మిగతా రెండు టీచర్స్ నియోజకవర్గాలు. ఒకప్పుడు అన్ని చోట్లా తిరుగులేని విజయాలు సాధించిన బీఆర్ఎస్ ఇప్పుడు పోటీకే ముందుకు రావడం లేదు. మూడు ఎమ్మెల్సీ స్థానాల పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. అందులో రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలు, ఒకటి పట్టభద్రుల నియోజకవర్గం . ఆదిలాబాద్ – నిజామాబాద్ – కరీంనగర్ – మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి పదవి కాలం ముగుస్తుంది. ఆదిలాబాద్ – నిజామాబాద్ – కరీంనగర్ – మెదక్ టీచర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన రఘోత్తమ్ రెడ్డి, వరంగల్ – ఖమ్మం – నల్గొండ టీచర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన నర్సిరెడ్డి పదవీ కాలం కూడా పూర్తి అవుతుంది. ఈ మూడు స్థానాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతోంది.మార్చి నెలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీజేపీ ముందుగా రెడీ అయింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పటాన్ చెరు నియోజక వర్గానికి చెందిన అంజిరెడ్డిని ప్రకటించారు. ఉపాధ్యాయ నియోజక వర్గాలకు విద్యాసంస్థల యజమానుల్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి చాన్స్ ఇవ్వాలా లేకపోతే కొత్త వారికి చాన్సివ్వాలా అని ఆలోచిస్తోంది. ఉపాధ్యాయ నియోజ కవర్గాల్లో మాత్రం మిత్రపక్షాలు అయిన కమ్యూనిస్టులకు మద్దతు ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నారు. త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రదానంగా ఆయా టీచర్ల సంఘాల మధ్యనే పోటీ ఉంటుంది. అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీలు ఎక్కువ దృష్టి పెడుతున్నాయి. 2019లో రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ గులాబీ పార్టీ అధికారికంగా అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలపలేదు. స్వతంత్రంగా పోటీ చేసిన చంద్రశేఖర్ గౌడ్‌కు చివరి నిమిషంలో అనధికారిక మద్ధతు పలికింది. కానీ జీవన్ రెడ్డి గెలిచారు. ఈ సారి ఏం చేయబోతున్నారన్నది మాత్రం స్పష్టత లేదు. పోటీ చేసేందుకు పలవురు ఆసక్తిగా ఉన్నారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టీఎస్టీఎస్ మాజీ ఛైర్మన్ చిరుమల్ల రాకేష్, టీఎన్జీఓ మాజీ అధ్యక్షుడు దేవీ ప్రసాద్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అవకాశంపై హామీ ఇస్తే పని చేసుకుంటామన్నారు. కానీ ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో సైలెంట్ గా ఉన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధారణంగా రాజకీయ పార్టీలు పోటీ చేయబోవని, ఉద్యమ సమయంలో తెలంగాణ వాదం ఎజెండాగా పార్టీ అధినేత కేసీఆర్ ఆ ఎన్నికలను ఉపయోగించుకున్నారని కేటీఆర్ ఇటీవల వ్యాఖ్యానిం చారు. ఓటర్ల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంటుందని, వాటి కంటే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కీలకమని ఆయన చెప్పారు. అంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నారని అనుకుంటు న్నారు. దానికి తగ్గట్లుగానే ఓటర్ల నమోదు సహా ఏ విషయం లోనూ బీఆర్ఎస్ చురుగ్గా లేదు. పరిస్థితి చూస్తుంటే..ఎన్నికల గ్రౌండ్‌ను బీఆర్ఎస్.. కాంగ్రెస్, బీజేపీలకు వదిలేస్తున్నట్లుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# మున్సిపల్ రచ్చ....

కరీంనగర్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం గడువు ముగిసింది. ముగింపు సందర్భంగా కార్పొరేటర్లకు కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సన్మానం ఏర్పాటు చేయగా బిఆర్ఎస్ కార్పొరేటర్ నిరసన ఆందోళన స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. ఐదేళ్ళ పాలనలో విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం సహజమే అయినా చివరి సమావేశం రోజున ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని పదవి కాలం ముగిసిన రోజున కలిసిపోతుంటారు.రాజకీయంగా నొప్పించే విధంగా మాట్లాడినట్టయితే క్షమపణలు చెప్పుకుని తమ పదవి కాలంలో జరిగిన అనుభవాలను నెమరువేసుకోవడం సహజం. కానీ కరీంనగర్ కార్పొరేషన్ చివరి సమావేశం రచ్చరచ్చగా సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.మేయర్ వై.సునీల్ రావు నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు. మేయర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా కార్పొరేటర్ భర్తలను సమావేశంలోకి అనుమతించకుండా గేటు వద్దనే పోలీసులు అడ్డుకోవడం పై నిరసన తెలిపారు. నిరసన ఆందోళనతో మహిళా కార్పొరేటర్ ల భర్తలను సమావేశంలోకి అనుమతించారు. కాషాయ కండువా వేసుకుని మేయర్.. కార్పొరేటర్‌లను సన్మానించడాన్ని వ్యతిరేకించారు. సాంప్రదాయ పద్దతిలో మేయర్ గౌను వేసుకోకుండా కాషాయ కండువా కప్పుకుని సన్మానం చేయడం అవమానకరంగా భావిస్తు సమావేశం నుండి బిఆర్ఎస్ కార్పోరేటర్ లు వాకౌట్ చేశారు.కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. సాంప్రదాయాన్ని మేయర్ కాలరాస్తున్నాడని కాషాయ కండువా వేసుకొని సన్మానించడాన్ని వ్యతిరేకించామని మాజీ మేయర్ రవీందర్ సింగ్ తెలిపారుమేయర్ వై.సునీల్ రావు బిఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ కార్పోరేటర్ లు నిరసన మద్య కౌన్సిల్ చివరి సమావేశం అట్టుడికింది. పదవి కాలం ముగింపు సందర్భంగా కార్పొరేటర్ ల సన్మానానికి సమావేశాన్ని పరిమితం చేయగా మేయర్ తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన ఆందోళన వ్యక్తం చేసి సన్మానాన్ని బహిష్కరించారు.బిఆర్ఎస్ తీరు నచ్చక అభివృద్ధి బిజేపి ద్వారానే సాధ్యమని బిజేపి లో చేరితే ఎమ్మెల్యే మెప్పు కోసం కొందరు అలజడి సృష్టించారని మేయర్ విమర్శించారు. ఎవరు ఏమనుకున్నా, గడిచినా ఐదేళ్ళలో మునుపెన్నడు లేనంతగా అభివృద్ధి చేశామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మెజార్టీ డివిజన్ లను బిజేపి కైవసం చేసుకుని కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేస్తామని మేయర్ స్పష్టం చేశారు.బిఆర్ఎస్ బిజెపి మధ్య పార్టీ ఫిరాయింపు వార్ జరుగుతుండగా కాంగ్రెస్ ఎంఐఎం కార్పొరేటర్ లు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేశారు. రాబోయే ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలిచి కార్పొరేషన్ కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ కార్పొరేటర్లు అంటే, తమ మద్దతుతోనే ఎవరైనా మేయర్ అవ్వడం లేదా తామే మేయర్ కావడం జరుగుతుందని ఎంఐఎం కార్పొరేటర్ లు అన్నారు.ఏనాడూ లేని విధంగా కరీంనగర్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున మోహరించిన పోలీసు బలగాల నడుమ చివరి సమావేశం, సన్మానాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. పోలీసుల తీరు,మున్సిపల్ అధికారుల వైఖరిపై బిఆర్ఎస్ కార్పోరేటర్ లు ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త సాంప్రదాయానికి ఈ కౌన్సిల్ సమావేశం తెరలేపిందని అభిప్రాయపడ్డారు. కౌన్సిల్ పాలకవర్గం గడువు ముగుస్తున్న తరుణంలోమేయర్ పార్టీ మారడం, చివరిది సమావేశం సాంప్రదాయానికి విరుద్ధంగా నిర్వహించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టాలి

హైదరాబాద్: ఆయిల్ పాం సాగులో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. నేడు సచివాలయంలో ఆయిల్ పాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రిగారు.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టలన్నారు. ఈ సంవత్సరంలో 16,729 ఎకరాలలో ఆయిల్ పాం సాగు చేపట్టగా, మార్చిలోగా 19,271 ఎకరాలలో ఆయిల్‌పాం సాగయ్యేటట్టు చర్యలు తీసుకొని, లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఆయిల్ పాం గెలల ధర కూడా పెరిగినందున రైతులను ఆయిల్ పాం సాగు వైపు ప్రోత్సహించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టలన్నారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పాం ప్రాసెసింగ్ యూనిట్ జూన్ 1 కల్లా పూర్తి చేసి, ఆయిల్ పాం గెలల ప్రాసెసింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీచ్ పల్లి, కల్లూరు గూడంలలో ప్రాసెసింగ్ ప్యాక్టరీల నిర్మాణానకి టెండర్ల ప్రక్రియ చేపట్టి, పనులు ప్రారంభించాలన్నారు. దీనివలన ఆయిల్ పాం సాగు చేపడుతున్న కొత్త జిల్లాలలో రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు, కొత్త రైతులు ముందకు రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా సంస్థకు ప్రభుత్వం కేటాయించిన భూములను సంస్థ పేరు మీదకు మార్చుకొని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్పోరేట్ సంస్థ మాదిరిగా పనిచేసేందుకు కార్పోరేట్ మోడల్లో వివిధ విభాగాలకు నిపుణత కలిగిన సిబ్బందిని నియమించుకునేట్టుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్, సిరిసిల్ల (సెస్) నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు మరియు పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి గారు ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా



విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలన్నారు. ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 ఊఖ వరకు 50% విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని, యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని ఆదేశించినారు. ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా ఆసాములు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయంగా నూలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యారన్ డిపో లో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఉ. రా. ఓబ. జెనీ. 1, తేదీ: 18.03.2024 ప్రకారము ఏ ఏ శాఖలు ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కో కు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు, చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

# ఆమెజాన్ లో ఇంటి దొంగలు...

హైదరాబాద్: అమెజాన్ కంపెనీ సరకు రవాణాలో వేయని ట్రిప్పులకు చెల్లింపులు జరిపి ఏకంగా రూ.102కోట్లు కొట్టేశారు. హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ఈ మోసంలో సంస్థ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారు. ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ సరకు రవాణా పర్యవేక్షణ హైదరాబాద్ నుంచి జరుగుతుండటంతో కుట్ర పూరితంగా మోసం చేశారు.: పనిచేస్తున్న సంస్థకు ఉద్యోగులు టోకరా వేయడంతో ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు భారీ నష్టం వాటిల్లింది. అందులో పనిచేసే ఉద్యోగులే హైదరాబాద్ కేంద్రంగా భారీ మోసానికి పాల్పడ్డారు. నకిలీ ట్రిప్పులతో డెలివరీ చేసే వారికి చెల్లించే కమిషన్ పేరిట భారీగా సొమ్ము చేసుకున్నారు. హైదరాబాద్ కేంద్రంగాఈ మోసం జరగడంతో పోలీస్ కేసు నమోదు అయ్యింది. అమెజాన్ కాల్ సెంటర్‌లో పనిచేసే ఉద్యో గులు, గతంలో పనిచేసి మానేసిన వారు.. అమెరికాలో సరకులు సరఫరా చేసే వారితో కలిసి ఈ కుట్రకు పాల్పడినట్టు అమెజాన్ సంస్థ ఫిర్యాదు చేసింది. ఈ మోసంతో అమెజాన్‌కు దాదాపు రూ.102 కోట్ల నష్టం వాటిల్లినట్టు సైబర్ సెక్యూ రిటీ బ్యూరోకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు మొదలుపెట్టారు.ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ సంస్థ ఈ కామర్స్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో సరకుల డెలివరీ వ్యాపారంలో అగ్రస్థానంలో ఉంది. ఈ క్రమంలో కస్టమర్లకు అవసరమైన సాంకేతిక సాయం మొత్తం హైదరాబాద్ నుంచి అందుతుంది.కస్టమర్ అమెజాన్ అప్లికేషన్‌లో కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసిన తర్వాత.. దానిని సమీపంలోని షిప్పింగ్ సెంటర్‌కు పంపిస్తారు. అక్కడి నుంచి వినియోగదారుడు ఉన్న ప్రాంతంలోని కేంద్రానికి వెళుతుంది. స్థానిక షిప్పింగ్ సెంటర్ నుంచి వినియోగదారుడి చిరునామాకు ఏజెంట్ల ద్వారా డెలివరీ చేస్తారు. ఇదంతా పూర్తిగా సాంకేతికతతో నడుస్తుంది.కస్టమర్ ఆర్డర్ చేసిన సరకు ఎక్కడుందనే విషయం ఎప్పటికప్పుడు అమెజాన్ కార్యాలయంలో ట్రాక్ అవుతుంది. బార్ కోడ్‌లను స్కాన్ చేయగానే ఈ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలనే స్పష్టత వచ్చేస్తుంది. కస్టమర్‌కు డెలివరీ ఇచ్చే వారి ఫోన్లలో ప్రత్యేక యాప్ ఉంటుంది. డెలివరీ కోసం స్థానిక షిప్పింగ్ సెంటర్ నుంచి వస్తువులను తీసుకున్న తర్వాత చెక్-ఇన్ చేస్తారు.ఆర్డర్లను వినియోగదారుడికి అందజేసిన తర్వాత చెక్-వుట్ చేస్తారు. డెలవరీ చేసే వారి జీపీఎస్‌ను ఎప్పటికప్పుడు అమెజాన్ ట్రాక్ చేస్తుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ।అమెజాన్ డెలివరీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంటారు. ఇది అమెజాన్ కమ్యూనికేషన్ రిలే కేంద్రంగా వ్యవహరిస్తుంది.సరకు డెలివరీ చేసే ఒక్కో వ్యక్తికి అదే రూట్లో ఉండే ఆర్డర్లను డెలివరీ చేయడానికి వస్తువులను అందిస్తారు. డెలివరీ సాధారణంగా కమిషన్ రూపేణా చెల్లిస్తారు. స్థానికంగా ఏజెన్సీలను నియమించుకుంటారు. డెలివరీ కోసం వెళ్లినపుడు కస్టమర్ స్పందించకపోయినా, అందుబాటులో లేకపోయినా, వివిధ కారణాలతో వస్తువులను తీసుకోడానికి నిరాకరించినా ఆ విషయం యాప్‌లో నమోదు చేస్తారు. దీనిని హైదరాబాద్‌లో కమ్యూనికేషన్ సెంటర్ ధృవీకరించాల్సి ఉంటుంది.కస్టమర్ ఆర్డర్ చేసిన వస్తువులను డెలివరీ చేయడానికి ఎంత దూరం ప్రయాణించారో లెక్కించి అందుకైన ఖర్చును డెలివరీ సంస్థలకు అమెజాన్ చెల్లిస్తుంది. ఇక్కడే ఉద్యోగులు, ఏజెన్సీలు మోసానికి పాల్పడ్డాయి. హైదరాబాద్‌లో రిలే కమ్యూనికేషన్ సెంటర్ ఉద్యోగులను ప్రలోభ పెట్టారు. గతంలో అమెజాన్‌లో పనిచేసి మానేసిన వారు దీనికి సూత్రధారులుగా వ్యవహరించారు. అమెరికాలో సరకుల డెలివరీకి వెళ్లకుండానే వెళ్లినట్లు నకిలీ ట్రిప్పులు నమోదు చేయించడం, ఆ తర్వాత వినియోగదారులు లేరని చెబుతూ వారికి కమిషన్లు చెల్లించారు.ఇలా కొంత కాలంగా ట్రాన్స్‌పోర్ట్ కమిషన్ల రూపంలో రూ.102.88 కోట్లను స్వాహా చేశారు. అమెజాన్ ఇంటర్నల్ ఆడిట్‌లో పెద్ద ఎత్తున ఇలాంటి లావాదేవీలు గుర్తించి ఆరా తీయడంతో అవన్నీ నకిలీగా తేలింది. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు అమెజాన్ ప్రతినిధి జీఎస్ అర్జున్ కుమార్ ఫిర్యాదు చేశారు.అమెజాన్ ఫిర్యాదు మేరకు మహ్మద్ అబ్దుల్ పహీమ్, కె అనిల్ కుమార్. ఆకాంక్షా పట్నాయక్, అవినాష్ కరి, కునాల్ కౌశిక్ దేవళ?ల, మహ్మద్ రిజావుల్లా, ఎండీ షాబాద్ అలీబాన్, ఎండీ. షోయబుద్దీన్, మహ్మద్ ముపాసిల్, షేక్ ఫర్వాన్, దువ్వాడ శివగణేశ్, బుడ్డి శివకుమార్ రాజ్, అబిలాష్, అజయ్ కుమార్, దాశరథి, హృదయ్ కుమార్, కొడారి తులసీరాజ్, పృథ్వీరెడ్డి చింతారెడ్డి, మహ్మద్ రహేల్, లోహిత్ మద్దాబత్తుల, మహ్మద్ ఆదిల్, సాయికుమార్, కమతం శివభరత్ కృష్ణలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# పెట్రోల్ పంపులో కల్తీ డీజిల్ కలకం

వికారాబాద్: పెట్రోల్ డీజిల్ బంక్ లలో కల్తీలకు పాల్పడుతుండటంతో తమ వాహనాలు చెడిపోతున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లా పరిగి కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్లో డీజిల్ లో కల్తీ జరిగిందని వినియోగదారులు ఆందోళనకు దిగారు. డీజిల్ లో కల్తీ జరిగింది అంటూ వినియోగదారులు పెట్రోల్ బంక్ సిబ్బందిని నిలదీశారు. పంపులో పని చేస్తున్న వ్యక్తులు ఒక్కో పంపులో ఒక్కో రకంగా డీజిల్ ఉంటుందని అన్నారు. మీకు కావాలంటే డెన్సిటీ చూపిస్తాం ,డిజిల్ లో మీటర్ పెట్టి చూపించడం జరిగింది. డీజిల్ డబ్బులో నురగలు రావడం డబ్బా కింది భాగం వాటర్ కనిపించడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వేల రూపాయలు ఇచ్చి జెసిబిలు, ట్రాక్టర్లు లారీలు, కార్లలో డీజిల్ వేయిస్తున్నాం. పంపులలో కల్తీ డీజిల్ విక్రయిస్తే ఆలస్యంగా వాహనాలు రిపేర్ అయ్యే అవకాశాలు ఉన్నాయని తొందరగా రిపేర్ కు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ ,డీజిల్ లో కల్తీలకు పాల్పడే పెట్రోల్ బంక్ లపై చట్టరీత్యా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పెట్రోల్ డీజిల్ వినియోగదారులు డిమాండ్ చేశారు. డీజిల్ను డెన్సిటీ చేసి చూపించిన పంపులో పనిచేసిన వ్యక్తులు టెస్ట్ పేపర్ పై టెస్ట్ చేసి చూపకపోవడం పట్ల పెట్రోల్ డీజిల్ వినియోగదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ లో డీజిల్ లో మరి టెస్ట్ పేపర్ పై ఎందుకు టెస్టు చేయలేదని వినియోగదారులు నిలదీస్తున్నారు. పెట్రోల్ డీజిల్ వినియోగదారులకు డెన్సిటీ పట్ల పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం సిబ్బంది ఎంత చెబితే అంతకి ఒప్పుకోవడం అనేది వినియోగదారులకు అర్థమయ్యే విషయం. కానీ ఇక్కడ టెస్ట్ పేపర్ పై డీజిల్ గాని పెట్రోల్ గాని ఒక చుక్క వేస్తే మొత్తం విస్తరిస్తుంది . ఏమాత్రం కల్తీ ఉన్నా వెంబడి టెస్ట్ పేపర్ పై మచ్చల రూపకంగా వినియోగదారులకు కనబడుతుంది. కనుకనే టెస్ట్ పేపర్ పై టెస్ట్ చేయకుండా అక్కడ సిబ్బంది తప్పుతోవ పట్టించారని ఆరోపించారు. అధికారులు కల్తీలకు పాల్పడుతున్న పెట్రోల్ పంపు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# మహాసభ ప్రతినిధుల్లో 140 మంది యువత

**- జైలు జీవితం గడిపినవారు 281 మంది**

**- 70ఏండ్ల పైబడినవారు 18మంది**

**- మహిళా ప్రతినిధులు 111 మంది**

సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభకు మొత్తం 635 మంది హాజరుకాగా..అందులో ప్రతినిధులు 476 మంది, పరిశీలకులు 118 మంది, వెటరన్స్ 10మంది, పీసీఎమ్స్ 31 మంది ఉన్నారు. ప్రతినిధులు, పరిశీలకుల్లో మహిళలు 111 మంది, పురుషులు 521 మంది, ఇతరులు ముగ్గురున్నారు. రాష్ట్ర కేంద్రం నుంచి 178 మంది ప్రతినిధులు హాజరుకాగా.. నల్లగొండ జిల్లా నుంచి అత్యధికంగా 51 మంది ప్రతినిధులు వచ్చారు. సూర్యాపేట నుంచి 41, యాదాద్రి భువనగిరి నుంచి 38, ఖమ్మం నుంచి 36, భద్రాద్రి కొత్తగూడెం నుంచి 34, సిద్దిపేట నుంచి 31 మంది చొప్పున హాజరయ్యారు. అతి తక్కువగా జగిత్యాల నుంచి ఒక్కరే హాజరయ్యారు. వికారాబాద్, కామారెడ్డి నుంచి ముగ్గురు చొప్పున హాజరయ్యారు. జోగులాంబ గద్వాల, మెదక్, నారాయణపేట, ఆదిలాబాద్, సిరిసిల్ల జిల్లాల నుంచి నలుగురు చొప్పున వచ్చారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఐదుగురు చొప్పున ప్రతినిధులు హాజరయ్యారు.మొత్తం సభ్యుల్లో పీజీ, ఆపైన ఉన్నతవిద్య అభ్యసించినవారు 111మంది, ప్రొఫెషనల్ విద్యను అభ్యసించినవారు 21 మంది, డిగ్రీ చదివినవారు 226 మంది, టెక్నికల్ విద్య చదివినవారు 16 మంది, ఇంటర్ చదివినవారు 127 మంది ఉన్నారు.పదో తరగతిలోపు చదివిన వారు 129 మంది కాగా.. నిరక్షరాస్యులు ఐదుగురున్నారు. ఇండ్ల కోసం చేసిన పోరాటం, మతోన్మాద వ్యతిరేక ప్రచారం, పోడు భూముల పోరాటాల్లో 566 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. 1970కి ముందు పార్టీలో చేరిన ప్రతినిధులు ఐదుగురున్నారు. మహాసభకు వచ్చిన ప్రతినిధుల్లో 1971-1980 మధ్యలో చేరినవారు 40 మంది, 1981-1990 మధ్యలో చేరినవారు 125 మంది, 1991-2000 మధ్యలో చేరినవారు 207 మంది, 2001-2010 మధ్యలో చేరినవారు 168 మంది, 2011-2021 మధ్యలో వచ్చినవారు 52 మంది, 2021-నుంచి ఇప్పటివరకూ 13 మంది చేరిన వారు ఉన్నారు. మహాసభలో పాల్గొన్న ప్రతినిధుల్లో బీసీలు



216 మంది, ఎస్సీలు 159 మంది, ఎస్టీలు 40, మైనార్టీలు 64 మంది, ఇతరులు 156మంది ఉన్నారు. మహాసభ ప్రతినిధుల్లో హౌల్‌టైమర్లు 394 మంది కాగా, రైతులు 34 మంది, వ్యవసాయ కార్మికులు 33మంది, కార్మికులు 21మంది, ఉద్యోగులు 58 మంది, విద్యార్థులు ముగ్గురు, నిరుద్యోగులు ముగ్గురు, వృత్తిదారులు పది మంది, ఇతరులు 79 మంది ఉన్నారు. ఏడాదిలోపు జైలు జీవితం గడిపినవారు 279 మంది, రెండేండ్లు గడిపినవాళ్లు ఇద్దరున్నారు. ఏడేండ్లు, ఆపైగా అజ్ఞాన జీవితం గడిపినవారు ఒక్కరుకాగా..రెండేండ్ల నుంచి ఆరేండ్ల వరకు గడిపినవారు ఎనిమిది మంది, 15 రోజుల నుంచి ఏడాది వరకు అజ్ఞాన జీవితం గడిపినవారు 43 మంది ఉన్నారు. మొత్తం ప్రతినిధుల్లో 21 నుంచి 30 ఏండ్లలోపు ఉన్నవారు 23 మంది, 31 నుంచి 40 ఏండ్లలోపు 117 మంది, 41 నుంచి 50 ఏండ్లలోపు 206 మంది, 51 నుంచి 60 ఏండ్లలోపు వాళ్లు 198 మంది, 61 నుంచి 70 ఏండ్లలోపు వారు 69 మంది, 71 నుంచి 80 ఏండ్లలోపు వారు 14 మంది, 81 నుంచి 90 మధ్య వయస్సు గలవారు నలుగురు ప్రతినిధులున్నారు. ప్రతినిధుల సభకు హాజరైన వారిలో 1970కి ముందు నుంచి హౌల్‌టైమర్లుగా ఉన్నవారు ఇద్దరు, 1971-1980 మధ్యలో 11మంది, 1981-1990 మధ్యలో 33 మంది, 1991-2000 మధ్యలో 134 మంది, 2001-2010 మధ్యలో 155 మంది, 2011-2020 మధ్యలో 71 మంది, 2021 తర్వాత 25 మంది ఉన్నారు. ప్రతినిధుల సభకు హాజరైన వారిలో 98 మంది సాధారణ సభ్యులు కాగా..28 మంది శాఖ కార్యదర్శులు, మండల, పట్టణ కమిటీల నుంచి 33 మంది, జిల్లా కమిటీల నుంచి 388 మంది, రాష్ట్ర కేంద్రం నుంచి 70 మంది, కేంద్ర కమిటీ నుంచి ముగ్గురు ఉన్నారు.

# గ్రామాలకు 1912 విద్యుత్ కాల్ సెంటర్ విస్తరణ

**- కరెంటు సమస్యలుంటే ఫోన్ చేయాలి**

**- వేసవి డిమాండ్‌కు తగినట్టే సరఫరా : టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ**

హైదరాబాద్: ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌కే పరిమితమైన విద్యుత్ కాల్ సెంటర్ నెంబర్ 1912ను గ్రామాలకు కూడా విస్తరింపచేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ చెప్పారు. ఆ మేరకు సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఇతర విద్యుత్ అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు ఆ కాల్ సెంటర్‌ను సంప్రదించాలని చెప్పారు. వచ్చే వేసవి కాలంలో పెరిగే విద్యుత్ డిమాండుకు తగినట్టు సరఫరాను మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. దానికోసం పక్కా కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేశా మనీ, అమలు కోసం నోడల్ ఆఫీసర్లుగా సీనియర్ ఇంజినీర్లను నియమించామని తెలిపారు. జనవరి నెలలో రాష్ట్ర విద్యుత్ డిమాండ్ దాదాపు



14,850 మెగావాట్లకు, దక్షిణ డిస్కంలో 9,500 మెగావాట్లకు చేరిందని వివరించారు. యాసంగి సీజన్ పీక్ స్థాయికి చేరే నాటికి విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

# కోహ్లీని చూసేందుకు భారీగా వచ్చిన ఫ్యాన్స్..

## స్టేడియం వద్ద తొక్కిసలాట

దాదాపు 13 ఏళ్ల తర్వాత టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దేశవాళి క్రికెట్ ఆడుతున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరుపున కోహ్లీ మైదానంలోకి అడుగుపెట్టారు. దీంతో కోహ్లీని చూసేందుకు స్టేడియానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చారు. దీంతో వారిని పోలీసులు కంట్రోల్ చేయలేకపోవడంతో స్టేడియం వద్ద స్వల్పంగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. రంజీ ట్రోఫీలో భాగంగా ఇవాళ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంతో రైల్వేస్ జట్టుతో ఢిల్లీ తలపడుతోంది. ఈ మ్యాచ్ లో ఆడబోతున్నట్లు ప్రకటించడంతో స్టేడియానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. దాదాపు 10 మందికి పైగా ఫ్యాన్ వచ్చారు. అయితే, ఫ్యాన్స్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ముందే గ్రహించిన ఢిల్లీ క్రికెట్ సంఘం అందుకు తగిన ఏర్పాటు కూడా చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్టేడియంలోకి ఫ్యాన్స్ తోసుకుంటూ వెళ్లే క్రమంలో కొందరు కిందపడిపోయి తొక్కిసలాట జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో ఓ భద్రతా సిబ్బంది కూడా గాయపడినట్లు తెలుస్తోంది. ముందుగానే భారీగా మోహరించిన పోలీసులు వెంటనే రంగంలోకి



దిగిన పరిస్థితిని చక్కదిద్దడంతో ప్రమాదం తప్పినట్లైంది. కాగా, మ్యాచ్ విషయానికి టాస్ గెలిచిన ఢిల్లీ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో కోహ్లీ స్టేడియంలో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ఓ అభిమాని హల్ చల్ చేశాడు. ఒక్కసారిగా మైదానంలోకి దూసుకెళ్లిన అతను కోహ్లీ కాళ్లపై పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అతడిని బయటకు పంపించేశారు.

# దురదృష్టం అంటే ఇదేనేమో.

## ఇలా కూడా రనౌట్ అవుతారా?

హైదరాబాద్: క్రికెట్ బ్యాట్స్‌మెన్లు విచిత్రంగా ఔట్ అవుతుంటారు. క్యాచ్, బౌల్డ్, రనౌట్ రూపంలో విచిత్రంగా ఔట్ అవుతూ ఆశ్చర్యపరుస్తారు. రనౌట్ లో బ్యాట్స్‌మెన్ల తప్పిదం, ఫీల్డర్ అద్భుత ప్రదర్శన అనేది కనిపిస్తుంది. ఇద్దరు ప్రమేయం లేకుండా రనౌట్ కావడమనేది అరుదుగా కనిపిస్తుంది. అండర్ 19 విభాగంలో దక్షిణాఫ్రికా–ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ బ్యాట్స్‌మెన్ ఔటైన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ చేస్తుండగా ఆర్యన్ క్రీజులో ఉన్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్ జాన్ రోల్స్ బంతి వేయగా ఆర్యన్ లెగ్ సైడ్ కొట్టాడు.
ఫీల్డర్ జోరిచ్ వాన్ మోకాలికి బంతి తగిలి వచ్చి వికెట్లకు తగిలింది. అప్పటికే బ్యాట్స్‌మెన్ క్రీజు బయట ఉన్నాడు. ఫీల్డర్లు అప్పీలు చేయడంతో అంపైర్ ఔట్ ప్రకటించాడు. దీంతో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ షాక్ గురై మైదానం వీడాడు. తొలుత ఆ బంతి హెల్మెట్‌కు తాకిందని భావించారు. కానీ రిప్లేలో మోకాలుకు తాకినట్లు తేలింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పాపం



ఇలా కూడా ఔట్ అవుతారా? అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. క్రికెట్ ప్రపంచంలో దురదృష్టమైన బ్యాటర్ ఇతడేనని కామెంట్లు చేస్తున్నారు. డెడ్ బాల్‌గా ప్రకటించాలని కొందరు నెటిజన్లు కోరుతున్నారు. ఆ బ్యాట్స్‌మెన్ దురదృష్టానికి మారుపేరుగా ఉన్నాడని కొందరు ఎగతాళి కామెంట్లు చేస్తున్నారు.

# అతని విషయంలో హార్దిక్ పాండ్యా

## తప్పు చేశాడు: అంబటి రాయుడు

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు విమర్శలు గుప్పించాడు. యువ బ్యాటర్ ధ్రువ్ జురెల్‌పై హార్దిక్ పాండ్యా నమ్మకం ఉంచాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో 18వ ఓవర్ ఆఖరి బంతికి సింగిల్ తీయడానికి హార్దిక్ పాండ్యా నిరాకరించాడు. స్ట్రైకింగ్ తానే ఉంచుకోవాలనే ఉద్దేశంతో పరుగు తీయలేదు. అయితే ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. హార్దిక్ పాండ్యాను అంబటి రాయుడు తప్పు బట్టాడు. బ్యాటింగ్‌కు కఠినంగా ఉన్న వికెట్‌పై హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేసినా.. సింగిల్ తీయకుండా తప్పు చేశాడన్నాడు. ధ్రువ్ జురెల్‌పై కాస్త నమ్మకం ఉంచి సింగిల్ తీసి ఉంటే పలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఆఖరి ఓవర్‌లో జట్టుకు 25 పరుగులు అవసరమైనా.. హార్దిక్ సాధించేవాడని తెలిపాడు. 'హార్దిక్ పాండ్యా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఎందుకంటే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా లేదు. అంతేకాకుండా మరో ఎండ్‌లో వరుసగా వికెట్లు పడ్డాయి. దాంతో అతను ఆచితూచి ఆడి ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. అయితే ఫినిషింగ్ టచ్ కూడా ఇవ్వాల్సింది. అతను కాస్త ధ్రువ్ జురెల్‌పై నమ్మకం ఉంచాల్సింది. ఆఖరి ఓవర్‌లో 25 పరుగులు అవసరమైనా.. చేసే సామర్థ్యం హార్దిక్ పాండ్యాకు ఉంది. కాబట్టి నాకు అనిపించింది ఏంటంటే.. ధ్రువ్ జురెల్‌పై కాస్త నమ్మకం ఉంచి ఆఖరి ఓవర్ వరకు



క్రీజులో ఉండి ఉంటే మ్యాచ్ మరింత హోరాహోరీగా మారేది. ఏది ఏమైనా హార్దిక్ మాత్రం అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు.'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా రాజ్ కోట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 26 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. దాంతో ఈ సిరీస్ ఆశలను ఇంగ్లండ్ 1-2తో సజీవంగా ఉంది. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 పుణె వేదికగా శుక్రవారం జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది.

# పిట్ట కొంచెం కూత ఘనం..

## 14 ఏళ్ల వయసులోనే 3 స్వర్ణాలు!

నేషనల్ గేమ్స్ 2025లో భారత స్విమ్మర్ దినిధి దేసింగు సత్తా చాటింది. మూడు స్వర్ణాలు గెలిచి ఔరా అనిపించింది. గతేడాది పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఈ 14 ఏళ్ల కర్ణాటక స్విమ్మర్.. తాజాగా జాతీయ క్రీడల్లో దుమ్ము రేపింది. బుధవారం జరిగిన మహిళల 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో దినిధి(2 నిమిషాల 3.24 సెక్లను)తో సరికొత్త రికార్డ్‌ను నమోదు చేసింది. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం హాషిక నెలకొల్పిన 2 నిమిషాల 7.08 సెకన్ల రికార్డ్‌ను బ్రేక్ చేసింది. ఢిల్లీకి చెందిన భవ్య(2 నిమిషాల 8.68 సెకన్లు), మహారాష్ట్ర స్విమ్మర్ అదితి(2 నిమిషాల 9.74 సెకన్లు) సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించారు.
100 మీటర్ల బటర్‌ఫ్లైలోనూ దినిధి(1నిమిషం 3.62 సెకన్లు) స్వర్ణం సాధించింది. కర్ణాటకకే చెందిన నైషా(1 నిమిషం 4.81 సెకన్లు), ఒడిషా స్విమ్మర్ శ్రిష్టి( 1 నిమిషం 5.20 సెకన్లు)తో రజత, కాంస్య పతకం గెలుచుకున్నారు. 4%శ%100 మీటర్ల ఫ్రీ స్టయిల్ రిలే జట్టు స్వర్ణం నెగ్గడంలోనూ దినిధి కీలకపాత్ర పోషించింది. దాంతో దినిధి ఖాతాలో మూడు స్వర్ణాలు చేరాయి. ఈ టీమ్ ఈవెంట్‌లో కర్ణాటక 4 నిమిషాల 1.58 సెకన్ల సమయంలోనే రేసు పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. మహారాష్ట్ర(4 నిమిషాల 2.17 సెకన్లు), తమిళనాడు(4 నిమిషాల 8.81 సెకన్లు) రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. 14 ఏళ్ల వయసులోనే మూడు స్వర్ణాలు గెలిచిన దినిధి దేసింగుపై నెటిజన్లు




ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'పిట్ట కొంచెం కూత ఘనం'అని కొనియాడుతున్నారు. మరో ఒలింపిక్ స్విమ్మర్ శ్రీహరి నటరాజ్.. రెండు గోల్డ్ మెడల్స్ గెలిచాడు. పురుషుల 200 మీటర్ల ఫ్రీస్టైల్, 4%శ%100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే రేసులో అతను విజేతగా నిలిచాడు. 4%శ%100 ఫ్రీస్టైల్ రిలేలో కర్ణాటక పురుషుల టీమ్ 3 నిమిషాల 26.26 సెకన్లతో ఆల్‌టైమ్ రికార్డ్ నమోదు చేసింది. స్విమ్మర్ల అసాధారణ ప్రదర్శనతో తొలి రోజు పోటీలు ముగిసే సరికి కర్ణాటక 5 స్వర్ణాలు, 2 రజతాలతో అగ్రస్థానంలో నిలిచాయి. తెలుగు రాష్ట్రాలు ఇంకా ఖాతా తెరవలేదు.

# కోహ్లీ కాదు.. ఆ ముగ్గురే అత్యుత్తమ

## బ్యాటర్లు: రికీ పాంటింగ్

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌పై ఆ జట్టు మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ తరం అత్యుత్తమ బ్యాటర్లలో స్మిత్ ఒకడని కొనియాడాడు.
ఫ్యాబ్–4 రేసు నుంచి కోహ్లీ తప్పుకున్నాడని తెలిపాడు.
రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో స్టీవ్ స్మిత్ శతకంతో చెలరేగాడు. అంతేకాకుండా టెస్ట్‌ల్లో 10 వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. స్మిత్‌కు ఇది 35వ టెస్ట్ సెంచరీ. దాంతో పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఆసీస్ తరఫున 10 వేల పరుగులు చేసిన నాలుగో బ్యాటర్‌గా.. 15వ అంతర్జాతీయ క్రికెటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే స్మిత్ గురించి మాట్లాడిన రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. స్టీవ్ స్మిత్‌తో పాటు జో రూట్, కేన్ విలియమ్సన్‌లు ఈ తరం అత్యుత్తమ బ్యాటర్లని అభిప్రాయపడ్డాడు. ఈ జాబితా నుంచి కోహ్లీ వైదొలగాడని పరోక్షంగా వెల్లడించాడు. 'స్మిత్ ఈ జనరేషన్ బెస్ట్ ప్లేయరా? అంటే కాదని వాదించలేం. జో రూట్ కూడా మరో అత్యుత్తమ బ్యాటర్. కేన్ విలియమ్సన్ రికార్డ్ కూడా బాగుంది. గత రెండెళ్లలోనే జో రూట్ అత్యుత్తమ ఆటగాడిగా నిలబడ్డాడు. ఐదారేళ్ల క్రితం నలుగురు ఆటగాళ్లు అత్యుత్తమంగా ఉన్నారు. ఇందులో కోహ్లీ కూడా ఒకడిగా ఉన్నాడు. జో రూట్ చివరి స్థానంలో ఉండేవాడు. ఎందుకంటే ఇతర ఆటగాళ్లలా అతను శతకాలు నమోదు చేయలేదు. కానీ గత నాలుగేళ్లలోనే అతను 19 సెంచరీలు నమోదు చేశాడు. ఇంగ్లీష్ అభిమానులను అడిగితే జో రూటే అత్యుత్తమ బ్యాటర్ అంటారు. ఆస్ట్రేలియన్లను అడిగితే స్మిత్ పేరు చెబుతారు. న్యూజిలాండ్ వాళ్లు




కేన్ విలియమ్సన్ బెస్ట్ బ్యాటర్ అంటారు. కాబట్టి ఎవరు అత్యుత్తమ బ్యాటర్ అనేది చెప్పడం కష్టం. కానీ వారి గణంకాలే ఎవరు అత్యుత్తమ బ్యాటర్ అని చెబుతాయి. కాబట్టి స్మిత్ బెస్ట్ బ్యాటర్ కాదని వాదించలేం.'అని రికీ పాంటింగ్ చెప్పాడు. 2020 వరకు తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను శాసించిన విరాట్ కోహ్లీ ఆ తర్వాత డీలా పడ్డాడు. 2020 వరకు 27 టెస్ట్ సెంచరీలతో ఫ్యాబ్–4లో విరాట్ కోహ్లీ టాప్‌లో ఉన్నాడు. అతని కంటే స్మిత్ ఒక సెంచరీ వెనుకంజలో ఉండగా.. కేన్ విలియమ్సన్ 6 శతకాలు తక్కువ చేశాడు. జో రూట్ అయితే 10 శతకాల వెనుకంజలో నిలిచాడు. కానీ గత ఐదేళ్లలో జోరూట్ అత్యుత్తమ ప్రదర్శనతో 36 శతకాలతో టాప్‌లో నిలవగా.. స్మిత్ 35 సెంచరీలు, కేన్ విలియమ్సన్ 32 శతకాలతో కోహ్లీ కన్నా ముందంజలో నిలిచారు. ప్రస్తుతం కోహ్లీ 30 శతకాలతో కొనసాగుతున్నాడు. గత నాలుగేళ్లలో కోహ్లీ 3 శతకాలు మాత్రమే నమోదు చేశాడు.

# యశస్వి ఔట్.. శుభ్‌మన్ గిల్ ఇన్!

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టు ఇదే!

ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌తో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన ఈ ఇద్దరూ ఇంగ్లండ్‌తో ప్రస్తుతం జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌కు దూరంగా ఉన్నారు. ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ అనంతరం టీమిండియా ఈ ఫార్మాట్‌కు దూరంగా ఉంది. గతేడాది శ్రీలంకతో ఒకే ఒక్క సిరీస్ ఆడగా.. అందులో నిరాశే ఎదురైంది. 28 ఏళ్ల తర్వాత శ్రీలంకతో వన్డే సిరీస్ కోల్పోయింది.

**ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా..**

ఆ సిరీస్ పరాజయం తర్వాత ఇంగ్లండ్‌తోనే మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఈ సిరీస్ జరుగుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మెగా టోర్నీకి ముందు ఈ సిరీస్‌ను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది. ఇప్పటికే ఈ సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకి బీసీసీఐ ఒకే జట్టును ప్రకటించింది.వెన్ను నొప్పితో బాధపడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా.. పూర్తిగా కోలుకుంటే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడని తెలిపింది. అయితే అతని ఫిట్‌నెస్‌పై ఎలాంటి సమాచారం లేదు.

**యశస్వి జైస్వాల్ డౌట్..**

ఇంగ్లండ్‌తో సిరీస్‌లో టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ సిరీస్‌లోని కాంబినేషన్‌నే ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగించనున్నారు. జట్టులోకి యశస్వి జైస్వాల్‌ను తీసుకోవడంతో ఓపెనర్‌గా ఎవరిని ఆడిస్తారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం చూస్తే..




యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. అప్పుడు గిల్ ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్ చేసే ఛాన్స్ ఉంది. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్‌కు బదులు కేఎల్ రాహుల్ బరిలోకి దిగుతాడు. ఒకవేళ గిల్‌ను ఓపెనర్‌గా పరిగణలోకి తీసుకుంటే రిషభ్ పంత్ వికెట్ కీపర్‌గా ఆడుతాడు. అప్పుడు కేఎల్ రాహుల్ బెంచ్‌కే పరిమితమవుతాడు.

**జడేజాకు నోఛాన్స్..** విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా మిడిలార్డర్‌లో ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగనున్నారు. మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్‌లు ప్రధాన పేసర్లుగా ఆడనున్నారు. రవీంద్ర జడేజాను ఆడించాలనుకుంటే అక్షర్ పటేల్ బెంచ్‌కు పరిమితమవుతాడు.

**ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్.. భారత తుది జట్టు(అంచనా):**
రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్(కీపర్), హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ.

# చరిత్ర సృష్టించిన ఉస్మాన్ ఖవాజా!

ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా చరిత్ర సృష్టించాడు. శ్రీలంక గడ్డపై డబుల్ సెంచరీ సాధించిన తొలి ఆసీస్ ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా 290 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించాడు.తన కెరీర్‌లో ఉస్మాన్ ఖవాజాకు ఇదే తొలి డబుల్ సెంచరీ కావడం విశేషం. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ఆసీస్ బ్యాటర్ శ్రీలంక గడ్డపై డబుల్ సెంచరీ చేయలేదు. కోలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్టిన్ లాంగర్ 166 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు ఇదే అత్యధిక స్కోర్ కాగా.. తాజాగా ఉస్మాన్ ఖవాజా అధిగమించాడు. శ్రీలంక గడ్డపై అత్యధిక పరుగులు చేసిన ఆసీస్ బ్యాటర్ల జాబితాలో ఉస్మాన్ ఖవాజా, జస్టిన్ లాంగ్(166), డామిన్ మార్టిన్(161), డారెన్ లెహ్‌మన్(153), స్టీవ్ స్మిత్(145)లు ఉన్నారు.తాజా మ్యాచ్‌లో ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీకి తోడుగా స్టీవ్ స్మిత్(141) సెంచరీతో చెలరేగాడు. జోష్ ఇంగ్లిస్ హాఫ్ సెంచరీతో రాణించడంతో ఆసీస్ ఇప్పటికే 527 పరుగుల భారీ స్కోర్ చేసింది.ఇదే మ్యాచ్‌లో స్మిత్ 35వ శతకం నమోదు చేయడంతో పాటు 10 వేల పరుగుల మైలురాయి అందుకున్న విషయం తెలిసిందే. దాంతో అతను తన పేరిట పలు రికార్డ్‌లను లిఖించుకున్నాడు. ఆసీస్ తరఫున 35 శతకాలు



నమోదు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అతని కంటే ముందు రికీ పాంటింగ్ ఈ ఘనతను అందుకున్నాడు. అంతేకాకుండా టెస్ట్‌ల్లో 10వేల పరుగుల మైలురాయి అందుకున్న నాలుగో ఆసీస్ బ్యాటర్‌గా.. 15వ అంతర్జాతీయ క్రికెటర్‌గా స్మిత్ నిలిచాడు. గత 14 ఏళ్లుగా ఆసీస్.. శ్రీలంక గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవలేదు. ఈ సారి ఆ ముచ్చట తీర్చుకోవాలనే ఆశతో ఉంది. ఇప్పటికే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరిన ఆసీస్.. శ్రీలంకను కూడా ఓడించాలనే పట్టుదలతో ఉంది. ఈ సిరీస్‌కు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూరం కాగా.. స్మిత్ జట్టును నడిపిస్తున్నాడు.

# చరిత్ర సృష్టించిన స్టీవ్ స్మిత్.. సచిన్‌కు సాధ్యం

## కాని వరల్డ్ రికార్డ్ సొంతం!

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మరే క్రికెటర్‌కు సాధ్యం కాని రికార్డ్‌ను సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగుల మైలు దాటి ఈ వరల్డ్ రికార్డ్‌ను అందుకున్నాడు. టెస్ట్‌ల్లో 10 వేల పరుగులు.వన్డేల్లో 5వేల పరుగులు.. టీ20ల్లో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు అంతర్జా తీయ క్రికెట్‌లో 50కి పైగావికెట్లు తీసిన ఏకైక ఆటగాడిగా స్టీవ్ స్మిత్ చరిత్రకెక్కాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరుగుతున్నతొలి టెస్ట్ ద్వారా స్మిత్ ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్‌లో స్మిత్(104 బ్యాటింగ్) అజేయ శతకంతో చెలరేగాడు.ఈ మ్యాచ్‌లో చేసిన తొలి పరుగుతోనే అతను 10వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు.భారత్‌తో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనే అతను ఈ ఫీట్ సాధించాల్సి ఉండగా.. సిడ్నీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 4 పరుగులకే వెనుదిరిగాడు. దాంతో 9,999 పరుగుల వద్ద నిలిచిపోయాడు. శ్రీలకంతో జరుగుతున్న మ్యాచ్‌లో 10 వేల పరుగుల మైలురాయితో పాటు 35వ టెస్ట్ శతకాన్ని అందుకున్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**